# నేడు బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి

## ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, ఏప్రిల్ 4 ( సిరి న్యూస్ )**
సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని జరిపేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సంగారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం పక్కన ఉన్న డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు. డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలు, సమాజానికి చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకల ద్వారా యువతలో సామాజికన్యాయం, సమానత్వం పట్ల అవగాహన పెంచాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, సామాన్య ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలని విజయవంతం చేయాలన్నారు. పుష్పాంజలి కార్యక్రమంతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, బాబూ జీవిత విశేషాలను వివరించే ఉపన్యాసాలు కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జయంతి వేడుకలు ప్రజల ఐక్యతను ప్రతిబింబించేలా, ఆయన ఆత్మీయంగా ఆవిష్కరించిన విలువలను కొనసాగించేలా జరుపుకుందామన్నారు.

## ఎస్పీని కలసిన ఎమ్మెల్యేలు

**సంగారెడ్డి, ఏప్రిల్ 4 ( సిరి న్యూస్ )**



సంగారెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. వీరివెంట మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, చేర్యాల ప్రభాకర్ , విఠల్ ఉన్నారు.

## ఉపాధి హామీ బకాయిలు వెంటనే ఇవ్వాలి

**సంగారెడ్డి, ఏప్రిల్ 4 ( సిరి న్యూస్)**



ఉపాధి హామీ బకాయిలు రెండు నెలలుగా పేరుకుపోయి ఉన్నాయని, ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడంలేదని ఈనెల 15వ తారీఖున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. నర్సిములు అన్నారు. సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆయన ఉపాధి కూలీల సమస్యలు తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు కూలీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ ఉపాధి హామీ పని నుండి దూరం చేసే చర్యలు మానుకోవాలని అన్నారు. వారం లోపల ఉపాధి హామీ డబ్బులు ఇవ్వకుంటే కలెక్టర్ కార్యాలయం ముందు కూలీలతో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజయ్య, నరేష్, సతీష్, అరుణ్, యాదయ్య, సంతోష, బిపాషా, చంద్రయ్య, జోగయ్య, రామచందర్, పద్మమ్మ, నర్సింలు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ

**అందోల్, ఏప్రిల్ 4 సిరి న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ సన్నబియ్యం కార్యక్రమాన్ని అందోల్ లో మార్క్ ఫెడ్ డైరెక్టర్ శేరి జగన్మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చెర్మన్ మ్యాతరి ప్రవీణ్ కుమార్ (డేవిడ్ ),మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాచకొండ ప్రదీప్ గౌడ్, మాజీ కౌన్సిలర్ తోట్ల రామకృష్ణ, కొట్టాల శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రొయ్యల శ్రీనివాస్, బోయిన మల్లేశం, సంపత్, బోయిని సత్యం, పెండ అరవింద్, కుమ్మరి నర్సింలు, దివిటి ప్రకాశం, పూర్ర శ్రీనివాస్, రొయ్యల రాజు, రొయ్యల విజయ్, దాసరి గోపాల్, నాదలపురం రమేష్, ప్రదీప్‌సుధీర్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ

**నారాయణఖేడ్ ఏప్రిల్ 4 (సిరి న్యూస్)**



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మనూర్ మండలం తోర్నల్ మాజీ సర్పంచ్ సంగారెడ్డి పాటిల్ అన్నారు. శుక్రవారం రేషన్ షాప్ లో సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ పాటిల్, దత్త రెడ్డి, నిజానంద్ రెడ్డి, అంబోజి, కాలేద్, సంగయ్య స్వామి, కేకే నర్సింలు, శరణప్ప, లాలా హమ్మద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖేడ్ బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం

**నారాయణఖేడ్ ఏప్రిల్ 4 (సిరి న్యూస్)**



జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన భోజీ రెడ్డిని న్యాయవాది మోహీద్ పటేల్ సన్మానించి శుభాకాంక్షలుతెలిపారు. అనంతరం నూతన ఉపాధ్యక్షుడు చంద్ర శేఖర్ రావు, కార్యదర్శి నరసింహా రావు, సహాయ కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి, కోశాధికారి సాయిలు, కార్యవర్గ సభ్యులు జి. నర్సా రెడ్డి, ఆనంద్ స్వరూప్ షెట్కార్, లక్ష్మణ్ రావులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మారుత్ రెడ్డి, న్యాయవాదులు సుధాకర్, విష్ణు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి, ఏప్రిల్ 4 ( సిరి న్యూస్ )**



సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి ,సదాశివపేట పట్టణాల్లో, పరిసర గ్రామాల్లో గత కొన్ని రోజులుగా నీటి సమస్య తీవ్రమైంది. పట్టణంలోని వార్డుల కు తాగునీటిని అందించక మున్సిపల్అధికారులు సతమతంఅవుతున్నారన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవ్వడంతో సమస్య ఏర్పడిందని మున్సిపల్అధికారులు చెప్పారు. నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి నీటి సమస్య లేకుండా చూడాలని సంబంధితఅధికారులకు సూచిం చారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సయస్యలు రాకుండా ముం దస్తు జాగ్రత్తలుతీసుకోవాలని సూచించారు. సుదూర ప్రాంతాల గ్రామాలు, తండాల్లో నీటి సమస్యను తీర్చాలని, వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించాలి కోరారు.

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**సంగారెడ్డి, ఏప్రిల్ 4 ( సిరి న్యూస్ )**



సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి శివకుమార్ప్రమాణ స్వీకారం చేయించి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ఏ విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం. భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వి.మహేష్, సంయుక్త కార్యదర్శిగా ఎన్. మల్లేశం, కోశాధికారిగా జె. శ్రీకాంత్, గ్రంథాలయ కార్యదర్శి గా నిజాముద్దీన్ రషీద్, క్రీడలు ,సంస్కృతిక కార్యదర్శిగా టి. శ్రీనివాస్, మహిళా ప్రతినిధిగా మంజుల రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా టి.. బుచ్చయ్య, జి. సుభాష్ చందర్, జి. నరసింహ, పి. మానిక్ రెడ్డి, కె. రాములు, ఎన్. దత్తాత్రి, జి. భాస్కర్ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తనను 9 వ సారి గెలిపించిన న్యాయవాదులందరికి ధన్యవాదాలు తెలుపుతూ తన సేవలు బార్ అసోసియేషన్ లో కొనసాగుతూ ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.